క్లుప్తంగా

వాహన రికార్డులు తప్పనిసరి

నందవరం : ద్విచక్ర వాహనదారులు హెల్మెంట్ ధరించాలని, వాహనదారులు రోడ్డు నింబంధనలు పాటించాలని ఎస్ఐ కేశవ సూచించారు. శుక్రవారం ధర్మపురం టోల్‌గేట్ వద్ద ఎస్ఐ వాహనాల తనిఖీ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ..డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, వాహనాల బీమా వంటి ధ్రువ పత్రాలను తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. ఓవర్ లోడ్‌తో ప్రయాణం చేస్తే జరిమానా తప్పదని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష తప్పదని స్పష్టం చేశారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పంచాయతీ ఈఓగా చంద్రశేఖర్

కోసిగి: స్థానిక మేజర్‌గ్రామ పంచాయతీ ఈఓగా చంద్రశేఖర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన ఆదోని మండలం మండిగిరి పంచాయతీ రెగ్యులర్ ఈఓగా పనిచేస్తూ కోసిగి పంచాయతీ అదనపు బాధ్యతలు చేపట్టినట్లు తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న ఈఓ తిరుమలేశ్వరెడ్డి డోన్ మండలం దొరపల్లె పంచాయతీకి వెళ్లారు. ఆయన స్థానంలో ఈయన బాధ్యతలు చేపట్టారు.

జయప్రదం చేయండి

పెద్దకడబూరు : ఈనెల 26వ తేదీన నిర్వహించే సీపీఐ 8వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు భాస్కర్ యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల శాఖ మాససభ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ 26న స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి చంద్రమ్మ భవనం వరకు ర్యాలీ ఉంటుందన్నారు. కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా ముఖ్య నాయకులు హాజరు అవుతున్నట్లు పేర్కొన్నారు. మండలం నుంచి అత్యధి సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, రైతు లు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చే యాలని కోరారు. మండల కార్యదర్శి వీరేష్, నాయకులు చంద్ర, బాబు, అంజి, లక్ష్మన్న, మునిస్వామి పాల్గొన్నారు.

మందుల పిచికారీలో జాగ్రత్తలు తీసుకోవాలి

గోనెగండ్ల: పురుగు మందు పిచికారీ చేసే సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని దేసీ ప్రోగ్రాం ఫెసిలేటర్ విశ్రాంత జేడీ జయచంద్ర, ఏడీఏ మహమ్మద్ ఖాద్రీ, ఏఓ హేమలత తెలిపారు. శుక్రవారం మండలంలోని గాజులదిన్నె గ్రామ సమీపంలో గోనెగండ్ల, ఎమ్మిగనూరు, పత్తికొండ, తుగ్గలి, నందవరం, మంత్రాలయం, పెద్దకడబూరు మండల దేసీ డీలర్లకు పంట పర్యావరణ విశ్లేషణ, పురుగు మందుల పిచికారీ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వేరుశనగ పంటలో వచ్చే తెగుళ్లు, పురుగులు, మిత్ర పురుగుల గురించి వివరించారు. ఏఈఓలు పులిరాజు, నిఖిలేశ్వరి, వీపీఏలు, డీలర్లు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు చేయూత



భోజనం వడ్డిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఎమ్మిగనూరుటౌన్: నిరుద్యోగులకు బుట్టా ఫౌండేషన్ చేయూతనిచ్చింది. డీఎస్సీ అభ్యర్థులకు 13 రోజులుగా మధ్యాహ్న భోజనం అందిస్తోంది. ఇందులో భాగంగా పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో శుక్రవారం డీఎస్సీ అభ్యర్థులకు మధ్యాహ్న భోజనం అందజేశారు.. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఫయాజ్, సోషల్ మీడియా సభ్యులు ఎస్ఎండీ షరీఫ్, రవికుమార్, కదిరికోట రాజు,జస్వంత్ పాల్గొన్నారు.

పశువుల తొట్టి.. ‘తమ్ముళ్ల’కు దోచిపెట్టి

- నాణ్యత ప్రమాణాలు గాలికి
- అలంకార ప్రాయంగా నీటి తొట్టెలు
- నిర్మాణంలో థర్డ్‌పార్టీ మాయాజాలం

మంత్రాలయం : తమ్ముళ్ల జేబులు నింపడంలో చంద్రబాబు సిద్ధ హస్తుడు. గతంలో నీరు–చెట్టు పేరుతో అలాగే దోచిపెట్టారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఉన్నదంతా ఊడ్చి ప్రభుత్వ ఖజానాను కొల్లగొట్టడంలో ఆయనకు ఆయనే సాటనే విమర్శలు సైతం లేకపోలేదు. ఈసారి ఎన్ఆర్ఈజీఎస్ నిధుల్లో తన చాకచక్యాన్ని చాటుకుంటున్నారు. పశువులకు నీటి తొట్ల నిర్మాణంలో తమ్ముళ్ల ధనదాహ జాతరకు తెరతీశారు. ప్రమాణాలకు తిలోదకాలు దిద్ది తూతమంత్రంగా పనులు కానిచ్చి కాసులు కాజేస్తున్నారు. వివరాలు..

పశువుల నీటి తొట్ల నిర్మాణాలు..

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో రాష్ట్ర ప్రభుత్వం పశువుల నీటి తొట్ల నిర్మాణానికి పచ్చ జెండా ఊపింది. వేసవిలో పశువుల దాహం తీర్చేందుకు తొట్లను ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేశారు. మంత్రాలయం నియోజకవర్గంలోని.. మంత్రాలయంలో 9 మంజూరుకాగా 6 తొట్లు పూర్తి చేశారు. కల్లుదేవకుంట, వి.తిమ్మాపురం, సుంకేశ్వరి, సౌలహళ్లి, వగరూరు, బూదూరు గ్రామాల్లో పూర్తిగా బూదూరు, మాలపల్లి, చెట్నెహళ్లి, చిలకలడోణలో నిర్మాణం చేపట్టలేదు. పెద్దకడబూరుకు 5 మంజూరుకాగా 2 హనుమాపురం, కంబదహాల్ గ్రామాల్లో నిర్మాణాలు పూర్తి చేశారు. హెచ్. మురవణి, దొడ్డిమేకల, కంబలదిన్నె పనులు చేపట్టలేదు. కోసిగి మండలానికి 12 తొట్లు మంజూరుకాగా 7 పూర్తి చేశారు. చింతకుంట, జుమ్మాలదిన్నె–2, ఐరన్‌గల్లు–2, సజ్జలగుడ్డం, జంపాపురంలో నిర్మించారు. వందగల్లు, పల్లెపాడు, డి.బెళగల్, ఆర్లబండ, కోల్మాన్‌పేటలో పనులు చేపట్టలేదు.





కల్లుదేవకుంటలో వృథాగా పశువుల నీటి తొట్టి, హనుమాపురంలో ఫ్లోరింగ్ కాంక్రీటు వేస్తున్న దృశ్యం

థర్డ్ పార్టీ అవతారం..

నీటి తొట్ల నిర్మాణాల్లో బాగానే మిగులు ఉండటంతో తెలుగు తమ్ముళ్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు థర్డ్ పార్టీ అవతారం ఎత్తారు. ఒక్కో తొట్టి నిర్మాణంలో రూ.10 వేల వరకు మిగులు ఉంటుందని అంచనా. మంత్రాలయం మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా చెలామణి అవుతున్న మేటీలు పనులు చేశారు. వి.తిమ్మాపురం, కల్లుదేవకుంట, బూదూరు గ్రామాల్లో కట్టినా ఎక్కడా పైపులైన్ కనెక్షన్లు ఇవ్వలేదు. కల్లుదేవకుంటలో ప్రజలు తాగడానికే నీళ్లు రాని వైనం. కట్టి మూడు నెలలు గడిచినా చుక్క నీరు లేదు. కనీసం పైపులైన్ వేయలేదు. పెద్దకడబూరు మండలం హనుమాపురం, కంబదహాల్‌లోనూ ఇదే పరిస్థితి. వాస్తవంగా నీటి నిర్మాణం పూర్తికాగానే పంచాయతీ కార్యదర్శులకు అప్పగించాల్సి ఉంది. అయితే నీటి కుళాయి కనెక్షన్లు ఇవ్వకపోవడం, నిరుపయోగం ఉండటంతో పంచాయతీ కార్యదర్శులు స్వాధీనం చేసుకోవడానికి వెనకడుగు వేస్తున్నారు. నిర్మాణంపై అధికారులు మాత్రం నాణ్యత పాటిస్తున్నామని సెలవిస్తున్నారు. నాణ్యత గుట్టు, తమ్ముళ్ల స్వార్థం బయట పడాలంటే నాణ్యత పరీక్షలు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



వి.తిమ్మాపురంలో కుళాయి కనెక్షన్ ఇవ్వకుండా వదిలేసిన తొట్టి

నిధుల కేటాయింపు ఇలా..

తొట్టి పొడవు 5 మీటర్లు, వెడల్పు 2 మీటర్లు, లోతు మూడు అడుగులతో నిర్మించాల్సి ఉంది. ఒక్కో తొట్టికి ప్రభుత్వం రూ.30,000 నుంచి రూ.34 వేల వరకు వెచ్చిస్తోంది. కొలతలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాలు పాటించాల్సి ఉంది. నిర్మాణానికి సంబంధించి సాధారణ కూలీలకు రూ.1,166, తొట్టిని నింపే ఇసుకకు రూ.764, బేసిమెంట్ బెడ్ కాంక్రీటుకు (40 ఎంఎం)కు రూ.5,864, తొట్టి ఫ్లోరింగ్‌కు సాధారణ కాంక్రీట్ సిమెంట్ (20 ఎంఎం)కు రూ. 3,622, ట్యాంకులో కుళాయికి రూ.283, డిస్ప్లే బోర్డు ఏర్పాటు రూ.850, వర్క్ ఫైల్‌కు రూ.100, జీఎస్టీ లెక్కింపు చార్జీలు రూ.1,713, ఇతర చార్జీలు రూ.2048 వెచ్చించనున్నారు. ఈ లెక్కన ఒక్క నీటి తొట్టికి రూ.34,326 ఖర్చు చేస్తున్నారు.

నిర్మాణాల్లో లోపాలు..

తొట్ల నిర్మాణంలో కొలతలు పాటిస్తున్నా నాణ్యత ప్రమాణాలు మాత్రం అంతంత మాత్రమే. తొట్టి అడుగున కొలతకు తగ్గట్టు లోతు తీయడం, బండ ఇసుక వేయడంలో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. వాస్తవంగా ఫ్లైయాస్ ఇటుకలు వాడాల్సి ఉండగా నాణ్యతలేని సిమెంట్ ఇటుకలు వాడుతున్నారు. సిమెంట్ వాడకంలోనూ సొంత లాభం చూసుకుంటున్నారు. క్యూరింగ్ చేయడం గాలికొదిలేశారు. ఇక పని ప్రదర్శన బోర్డుకు ఏకంగా రూ.850 వెచ్చించడం హాస్యాస్పదం, ఇతర ఖర్చులకు రూ. 2,048 కేటాయించడం వెనుక మతలబు అర్థం కావడం లేదు.

అర్ధనగ్నంగా కూర్చొని నిరసన



అర్ధనగ్నంగా నిరసన తెలియజేస్తున్న కార్మికులు

ఆదోని టౌన్: ఆదోని మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె శుక్రవారం 17వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ కార్మికులు అర్ధనగ్నంగా మోకాళ్లపై కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ప్రభుత్వం పిల్లల చదువుల కోసమై తల్లికి వందనం పేరిట రూ.13 వేలను విడుదల చేసిందన్నారు. కానీ మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల్లో ఏ ఒక్కరికీ తల్లికి వందనం పథకం జమ కాలేదన్నారు. ఈ విషయాన్ని కార్మికులు ప్రభుత్వానికి తెలిపినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పిల్లల ఉన్నత చదువులకు సహకరించాలని కోరారు. తమ డిమాండ్లను పరిష్కరించాలన్నారు.

చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలి

మంత్రాలయం రూరల్ : అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయాలని ఈ నెల 23వ తేదీన కర్నూలు నిర్వహించే చలో కలెక్టర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి భీమేశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో సీడీపీఓ రాజేశ్వరిదేవికి సీఐటీయూ ఆధ్వర్యంలో సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ప్రాణేష్, కల్యాణి, శ్వేత, స్వప్న పాల్గొన్నారు.

‘ఉరుకుంద’కు పెరిగిన ఆదాయం



వేలం పాట నిర్వహిస్తున్న దృశ్యం

కౌతాళం: జిల్లాలో ప్రసిద్ధి చెందిన ఉరుకుంద ఈరన్నస్వామి ఆలయం వద్ద స్వామి వారికి సమర్పించే టెంకాయల విక్రయ వేలం పాటను శుక్రవారం క్షేత్రంలోని డార్మెంటరీ హాల్‌లో దేవదాయశాఖ జిల్లా ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. షీల్డ్ టెండర్లు, ఆన్‌లైన్ టెండర్లను పిలిచారు. వేలంలో గత ఏడాది కన్నా రూ. 48,06,227 ఆదాయం పెరిగింది. కొబ్బరి కాయలను సరఫరా చేసి హోల్‌సెల్‌గా అమ్ముకునేందుకు కోసిగికి చెందిన ప్రభుదేవ రూ.56,43,111తో షీల్డ్ టెండర్లు వేసి దక్కించుకోగా కొబ్బరి అరచిప్పలను పోగు చేసుకొనుటకు జరిగిన వేలంలో కోసిగి చెందిన ముత్తన్న రూ.60,13,116కు దక్కించుకున్నాడు. గతేడాది రెండు టెండర్లు కలిపి రూ. 68,50,000కు దక్కించుకోగా ఈ ఏడాది మొత్తం 1,16,56,227 పలికింది. దీంతో ఏకంగా ఆలయానికి రూ.48లక్షల మేర ఆదాయం పెరిగింది. అలాగే అన్నదానానికి సంవత్సరం పాటు కూరగాయాలను సరఫరా చేసేందు కు మార్కెట్ ధర కిలో కాయగూరలు రూ. ఒక్క రూపాయి తక్కువకు, ఆకు కూరలు రూ.50పైసలు తక్కువకు సరఫరా చేసేందుకు కిందిగేరి నరసింహులు దక్కించుకున్నారు. శ్రావణమాసంలో దేవాలయం వద్ద పారిశుద్ధ్య పనులు చేపట్టడానికి షీల్డ్ టెండరు ద్వార వీరేష్ రూ. 25వేలకు కోట్ చేసినట్లు ఇన్‌స్పెక్టర్ వెంకటేష్ తెలిపారు. ఆలయ పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేష్, ప్రధాన, ఉపప్రధాన అర్చకులు ఈరప్పస్వామి, మహదేవస్వామి, ఆలయ ఇన్‌స్పెక్టర్ వీరేష్ సిబ్బంది కుమార్ పలువురు పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ నూతన కమిటీ



గ్రామ కమిటీ నాయకులతో విశ్వహిందూ పరిషత్ నాయకులు

ఆదోని అర్బన్: మండలంలోని సంతెకూడ్లూరు గ్రామంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు అర్థగేరి బసవన్నగౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం నూతన కమిటీని ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా హుల్తి సిద్ధప్ప, ఉపాధ్యక్షుడు చెన్నబసయ్య, కార్యదర్శి ఎర్రిస్వామి, భజరంగదళ్ బెన్నె మహాలింగ, సత్సంగ ప్రముఖ్ బిజారి సిద్దిలకు బాధ్యతలు అప్పగించారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పంపాపతి, జిల్లా ఉపాధ్యక్షుడు తలారి ఆంజనేయులు, భీమ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షతోనే అరెస్టులు



మాట్లాడుతున్న ఎంకే శివప్రసాద్

ఎమ్మిగనూరుటౌన్: కూటమి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా కక్షపూరితంగా అక్రమ కేసులు బనాయిస్తోందని ఇందులో భాగంగానే వైఎస్సార్‌సీపీ నాయకుడు,మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డిని అరెస్ట్ చేశారని పార్టీ చేనేత విభాగం జిల్లా అధ్యక్షుడు ఎంకె శివప్రసాద్ అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రెడ్‌బుక్ పేరుతో ప్రజాదరణ ఉన్న వైఎస్సార్‌సీపీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపడమే లక్ష్యంగా పాలన సాగిస్తున్నారని విమర్శించారు. చెవిరెడ్డిని అరెస్ట్ చేయడం వెనుక కుట్ర దాగివుందన్నారు. కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పికొట్టే సమయం దగ్గరలో ఉందని, ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పారు. ఇచ్చిన హామీలు ఏడాదైనా అమలు చేయలేక డైవర్షన్ రాజకీయాలు చేస్తూ అరెస్టుల పర్వం సాగించడం సరికాదన్నారు. కక్షసాధింపు చర్యలను మానుకోవాలని హితవు పలికారు.

పని గంటల పెంపునకు వ్యతిరేకంగా నిరసన

ఆదోని రూరల్: పని గంటల పెంపునకు వ్యతిరేకంగా శుక్రవారం సీఐటీయూ కార్యదర్శి గోపాల్, ఏఐటీయూసీ కార్యదర్శి యంకన్న ఆధ్వర్యంలో ఆదోని పట్టణంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. స్థానిక మున్సిపల్ మైదానం నుంచి ర్యాలీ పొట్టి శ్రీరాములు విగ్రహం వద్దకు సాగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఈరన్న, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు బాబు,ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి వెంకప్ప మాట్లాడుతూ.. టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికుల పని గంటల పెంపుని వ్యతిరేకించాలన్నా రు. రోజూ 10 గంటలు పని చేయాలని క్యాబినెట్‌లో తీర్మానిస్తూ జీఓ జారీ చేయడం తగదన్నారు. పనిగంటల పెంపును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేబర్ కోడ్‌ను వ్యతిరేకించాలని జులై 9వ తేదీ దేశవ్యాప్తంగా చేపట్టే సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు రామాంజనేయులు నాగరాజు, హుసేని, షేక్షావలి, నారాయణ, మల్లికార్జున, మణెమ్మ పాల్గొన్నారు.

ఎమ్మిగనూరుటౌన్: రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచడం దారుణమని సీఐటీయూ నాయకులు గోవిందు,రాముడు, ఐఎఫ్‌టీయూ నాయకులు అనీఫ్,బాలరాజు,ఏఐకెఎంఎస్ నాయకులు సత్యన్న అన్నారు.కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు నిరసనగా శుక్రవారం ఆయా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ చేపట్టి అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శేషఫణికి అందజేశారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని కార్పోరేట్ సంస్థలకు లాభం చేకూర్చేలా కార్మికుల పనిగంటలు పెంచడం శోచనీయమన్నారు.



ర్యాలీలో పాల్గొన్న ప్రజా సంఘాల నాయకులు

ప్రభుత్వ తీరు దుర్మార్గం..

కూటమి ప్రభుత్వం కార్మికుల పనిగంటలు పెంచడం దుర్మార్గమని ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు నర్సింహారెడ్డి, విజయేంద్ర విమర్శించారు.శుక్రవారం పట్టణంలోని సోమప్ప సర్కిల్‌లో ధర్నా చేపట్టారు.సంఘం నాయకులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఇద్దరికి గాయాలు

మంత్రాలయం రూరల్ : మండలంలోని మాధవరం– సుగూరు గ్రామాల మధ్య ప్రధాన రోడ్డులో లారీ ఢీకొని మహిళలకు తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఈ నెల 17న ఏరువాకపౌర్ణమి కరి పండుగ సందర్భంగా బోయ రామాంజనేయులు, సుజాత దంపతులు సూగూరు నుంచి మాధవరం గ్రామానికి బైక్‌పై వెళ్లారు. పండుగ ముగించుకుని తిరుగు ప్రయాణంలో స్వగ్రామానికి బయలుదేరారు. మార్గ మధ్యలో ఫరూక్ పొలం వద్ద వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. భార్యభర్తలు ఇరువురు ఎగిరి కిందపడిపోయారు. రామాంజనేయులు స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. భార్య సుజాతకు కుడి చేతికి తీవ్ర రక్త గాయమైంది. వెంటనే ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిశీలించిన వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు రెఫర్ రు. ప్రస్తుతం సుజాత ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. సుజాత మామ ముక్కన్న ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ వీరేష్ తెలిపారు.

యోగాతో ఆరోగ్యయోగం



యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు

ఆదోని టౌన్: శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో దోహదపడుతుందని విద్యుత్‌శాఖ ఇన్‌చార్జి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పురుషోత్తం అన్నారు. స్థానిక విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. యోగా మాస్టర్ వేణుగోపాల్ ఆసనాలు వేయించారు. ప్రతి ఒక్కరూ యోగాను అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈలు లోకేష్, చెన్నయ్య, ఉలిగప్ప, రిటైర్డ్ ఏఈ నాగభూషణం పాల్గొన్నారు.

ఆదోని రూరల్: మండలంలోని పెద్దహరివాణం జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇన్‌చార్జి హెచ్ఎం చిరంజీవి, వ్యాయామ ఉపాధ్యాయుడు జి.రామన్న, యోగా మాస్టర్ ట్రైనర్‌లు వెంకటేష్, రవికుమార్ పాల్గొని యోగాసనాలు వేయించారు.

ఎమ్మిగనూరుటౌన్: యోగాతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని, శనివారం నిర్వహించే యోగా కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని స్పెషల్ ఆఫీసర్, డీఆర్‌డీఏ పీడీ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి సూచించారు. స్థానిక మున్సిపల్ సమావేశ భవనంలో యోగా ట్రైనర్లు,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,వార్డు సచివాలయ సిబ్బంది,పలు ప్రభుత్వ శాఖల అధికారులతో యోగా దినోత్సవ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లను పరిశీలించారు. పట్టణ సీఐ శ్రీనివాసులు,ఎంఈఓలు ఆంజనేయులు,మధుసుదన్‌రాజు,నోడల్ అధికారి స్వర్ణలత పాల్గొన్నారు.

పెద్దకడబూరు: యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీఓ ప్రభావతి పిలుపునిచ్చారు. శనివారం ఉదయం 7గంటలకు ఆదర్శ పాఠశాలలో యోగా కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

కోసిగి: యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి అయిన భాస్కర్ సూచించారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలో 27వేల మంది నమోదు చేయించుకున్నారని తెలిపారు. మండలంలో 106 కేంద్రాల్లో నేడు యోగా నిర్వహిస్తామని చెప్పారు. ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, ఎంఈఓ శోభరాణి, ఏఈలు మాలిక్‌బాషా, తిమ్మరాజు పాల్గొన్నారు.

మంత్రాయలం రూరల్ : యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీఓ నూర్జహాన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి ఎంపీడీఓ యోగా దినోత్సవంపై సమావేశం నిర్వహించారు. పీఆర్ ఏఈ మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అన్నదమ్ముల మధ్య ఘర్షణ



దాడిలో గాయపడిన బోయ రంగస్వామి

ఎమ్మిగనూరురూరల్: మండలంలోని ఎస్.నాగలాపురం గ్రామంలో పొలం విషయంలో అన్నదమ్ముల మధ్య జరిగిన ఘర్షణలో బోయ రంగస్వామి అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు..గ్రామానికి చెందిన బోయ రంగన్న కుమారులు బోయ రంగస్వామి, బోయ కౌలుట్ల, బోయ మహానంది పొలం విషయంలో శుక్రవారం ఉదయం గొడవపడ్డారు. తమ పొలం కడివెళ్ల గ్రామానికి చెందిన వ్యక్తి..తమదేనని కోర్టులో కేసు వేశాడు. ఇదే విషయంపై బోయ రంగస్వామి పొలం కోర్టు కేసులో ఉన్నందున నేను వెళ్లి కోర్టులో కేసు వేసిన వ్యక్తితో మాట్లాడి పరిష్కస్తానని తమ్ముళ్లైన బోయ కౌలుట్ల, మహానందితో గొడవపడ్డాడు. ఘర్షణలో అన్న రంగస్వామిని తమ్ముళ్లు, కుటుంబ సభ్యులు కొట్టడటంతో రంగస్వామికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయనను చికిత్స కోసం స్థానిక ప్రాంతీయ ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం కర్నూల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బాధితుడి భార్య నరసమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని రూరల్ పోలీసులు తెలిపారు.

గోనెగండ్లలో మళ్లీ బైక్‌ల చోరీ

- రెండు రోజుల్లో రెండు బైకుల అపహరణ

గోనెగండ్ల: మండల కేంద్రంలో ద్విచక్ర వాహనాల దొంగతనాలు రెండు రోజులుగా మళ్లీ ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం స్థానిక బస్టాండ్ సమీపంలో ఆపిన బండిని గుర్తుతెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. గోనెగండ్లకు చెందిన కౌలుట్లయ్య తన హోండా షైన్ బైక్‌ను బస్టాండ్ సమీపంలో తన బంధువుల ఇంటి ముందు నిలిపాడు. అరగంట లోపు బస్టాండ్ దగ్గర తన పనులు ముగించుకొచ్చి చూస్తే బైక్ కనిపించలేదు. అలాగే గురువారం ఉదయం గంజిహళ్లి క్రాస్ రోడ్డు సమీపంలోనున్న సిమెంట్ దుకాణం వద్ద నిలిపిన పల్సర్ బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. చోరీలు పట్టపగలే జరుగుతుండటం గమనార్హం. రెండు రోజుల క్రితం కురువ వెంకటేష్‌ను పెద్దమరివీడు గ్రామ సమీపంలో కాపు కాచి అరెస్టు చేసి 30 బైకులను స్వాధీనం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక ఈ ప్రాంతంలో ద్విచక్ర వాహనాల దొంగల బెడద తగ్గిందని ప్రజలు అనుకునేలోపే రెండు రోజులుగా వరుస దొంగతనాలు జరగడంతో ప్రజలు, పోలీసులు ఉలిక్కిపడ్డారు. శుక్రవారం గోనెగండ్ల బస్టాండ్ సమీపంలో జరిగిన బైకు దొంగతనంను ఇద్దరు వ్యక్తులు చేసినట్లు, దొంగలించిన బైకును ఎమ్మిగనూరు వైపు తీసుకెళ్లినట్లు బస్టాండ్ సమీపంలో ఉన్న ఓ షాపు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలో రికార్డు అయ్యింది.

కేసు నమోదు చేయాలి

పెద్దకడబూరు : ఆదోని మండలం ధనాపురంలో దళిత సర్పంచ్‌ను అవమానించిన ఎమ్మెల్యే పార్థసారధి, టీడీపీ నాయకురాలు గుడిసె కృష్ణమ్మపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఎంపీ యువరాజు శుక్రవారం డిమాండ్ చేశాడు. సర్పంచ్‌ను అవమానించిన వారు బహిరంగంగా క్షమాపణ చెప్పేంత వరకు పోరాటం సాగిస్తామన్నారు.

రెవెన్యూ సేవలను వినియోగించుకోండి

నందవరం : ప్రతి ఒక్కరూ రెవెన్యూ సేవలను వినియోగించుకోవాలని తహసీల్దార్ శ్రీనివాసులు అన్నారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాయలంలో అధికారులు, సిబ్బంది రెవెన్యూ దినోత్సవం నిర్వహించారు. ముందుగా తహసీల్దార్ శ్రీనివాసులు, ఆర్ఎస్‌డీటీ మహేష్, డిప్యూటీ తహసీల్దార్ శశిధర్‌రావు కేక్ కట్ చేశారు. మండల సర్వేయర్ అక్బర్‌బాషా, ఇన్‌చార్జ్ ఆర్ఐ సుబ్బారెడ్డి, వీఆర్వోలు, సర్వేయర్లు పాల్గొన్నారు.

ఎమ్మిగనూరురూరల్: రెవెన్యూ ఉద్యోగులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని తహసీల్దార్ శేషఫణి సూచించారు. శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ డే జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి, ఉత్తమ సేవలు అందించిన రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ జోతిర్మయి, వీఆర్వోలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అలాగే రెవెన్యూ ఉద్యోగులు తహసీల్దార్‌ను ఘనంగా సన్మానించారు. రిటైర్డ్ రెవెన్యూ అధికారి రాజన్నను సన్మానించారు. డీటీ వీరేంద్రగౌడ్, సర్వేయర్ వహీద్, ఆర్ఐ షాహిద్‌పాల్గొన్నారు.

కౌతాళం: రెవెన్యూ సేవలు మొదలై 1435 సంవత్సరాలు గడిచిందని తహసీల్దారు రజనీకాంత్‌రెడ్డి అన్నారు. రెవెన్యూ దినోత్సవంను శుక్రవారం ఘనంగా చేపట్టారు.అనంతరం రిటైర్డ్ తహసీల్దారు ఉప్పలప్ప, వీఆర్ఓలు హనుమంతరావు, వెంకటేశ్వరరావును ఘనంగా సన్మాంచారు. కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామయ్య, వీఆర్ఓలు,డీలర్లు, సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెద్దకడబూరు : రెవెన్యూ కార్యాలయం ప్రజా సేవలకై పని చేస్తుందని తహసీల్దారు గీతాప్రియదర్శిని పేర్కొన్నారు. మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం రెవెన్యూ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం 8మంది వీఆర్ఓలు, ఇద్దరు గ్రామ సేవకులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. మాజీ విఆర్ఓ రామలింగారెడ్డిని సన్మానించారు.

మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

ఎమ్మిగనూరుటౌన్: సమస్యల పరిష్కారం కోసం 45 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడంతో శుక్రవారం పట్టణంలో మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికులు వినూత్నంగా నిరసన తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం నుంచి ఎస్‌బిఐ, వీవర్స్ కాలనీ మీదుగా సోమప్ప సర్కిల్‌కు చేరుకొని మెడకు ఉరితాళ్లు బిగించుకొని ప్రభుత్వ నిరంకుశవైఖరి పట్ల నిరసన వ్యక్తం చేశారు. యూనియన్ నాయకులు నారాయణ,రాజేంద్ర మాట్లాడుతూ ప్రభుత్వ తీరును ఎండగట్టారు



శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్. నం.: 72
(APMACS చట్టం, 1995 క్రింద నమోదైనది) RBI లైసెన్స్ నం: UBD, AP, 1671 P
#XIII/172, 173, ఫ్లవర్ బజార్, ఆదోని – 518 301, కర్నూలు జిల్లా, ఆం.ప్ర.

వేలం ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(2) క్రింద సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.

MTL A/c No.: 200230141001472, 1).ఎస్.అమీర్‌బాషా తండ్రి ఎస్.నజీర్ బాషా, 2).ఎస్.ఆమీర్ బాషా తండ్రి ఎస్.నజీర్ బాషా, ఇ.నం: 21-307, శివ శంకర్ నగర్, ఆదోని వారికి చెందిన సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా ఆదోని మరియు రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూలులోని ఆస్తి శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ ద్వారా బహిరంగ వేలంలో విక్రయించబడును.

ఆస్తి కొలతలు మరియు సరిహద్దులు

రిజిస్ట్రేషన్ జిల్లా కర్నూలు, సబ్ రిజిస్ట్రేషన్ ఆదోని, మండిగిరి గ్రామం, సదాపురం గ్రామ పంచాయతీ సైట్-ఎ శ్రీనగర్ కాలనీలో L.P.No: 550/86, సర్వే నం: 35/ఎ, 35/బి, ప్లాట్ నం: 56లో దక్షిణం వైపు యావత్తు. సరిహద్దులు: తూర్పు: అదే ప్లాట్ నం: 56 (10 అడుగులు తూర్పు-పశ్చిమం మరియు 25 అడుగులు, ఉత్తరం-దక్షిణం ప్లాట్ నం: 56)లో భూమి మిగతా భాగం మరియు తర్వాత ప్లాట్ నం: 57, పశ్చిమం: ప్లాట్ నం: 55, ఉత్తరం: ప్లాట్ నం: 56 గల అదే ప్లాట్ (40 అడుగులు తూర్పు-పశ్చిమం మరియు 35 అడుగులు ఉత్తరం-దక్షిణం)లో భూమి మిగతా భాగం మరియు తర్వాత ప్లాట్ నం: 50, దక్షిణం: 33 అడుగుల వెడల్పు కాలనీ రోడ్. కొలతలు: తూర్పు-పశ్చిమం: 30 అడుగులు, ఉత్తరం-దక్షిణం: 25 అడుగులు, మొత్తం ఏరియా: 2520.00 చ.అడుగులు.

వేలం తేదీ: 22-07-2025, రోజు: శుక్రవారం; సమయం: ఉ.11.00 గం.కు
రిజర్వు ధర: రూ.11,00,000/-; బయానా: రూ.1,10,000/-
వేలం ప్రదేశం: బ్యాంక్ యొక్క 2వ అంతస్తు
సంప్రదించు నంబర్లు: ఆఫీసర్ 9652799226 క్రెడిట్ మేనేజర్ నం.9440507523

నియమ, నిబంధనలు

1) తేదీ: 22-07-2025, శుక్రవారం రోజున లేదా అలోగా పైన తనఖాపెట్టిన ఆస్తి కొనుగోలు చేయుట కొరకు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్, ఆదోని, కర్నూలు జిల్లా ద్వారా సీల్డు కొటేషన్లు కోరబడుచున్నవి. కొటేషన్ ఫారములు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క మెయిన్ బ్రాంచ్‌లో లభిస్తాయి. 2) సీల్డు కొటేషన్లు తెరిచిన తర్వాత రిజర్వు ధరకు పైగా కొటేషన్ ఉన్నచో, అక్కడి నుండి వేలం జరుగును మరియు రిజర్వు ధరకు తక్కువగా కొటేషన్ ఉన్నచో, రిజర్వు ధర నుంచి వేలం జరుగును. 3) వేలంలో పాల్గొనదలచిన బిడ్డర్లు శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌కు చెల్లింపయ్యేలా పే ఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో అడ్వాన్స్‌గా బయానా రూ.1,10,000/- (ఒక లక్ష పది వేల రూపాయలు మాత్రమే) డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. 4) అత్యధిక ధర ఆఫర్ చేసిన గెలుపొందిన బిడ్డరు అదేరోజున బిడ్ మొత్తంలో 25% (డిపాజిట్ చేసిన మొత్తంతో కలిపి)ను డిపాజిట్ చేయాలి మరియు మిగిలినది 15 రోజులలోగా శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్‌కు చెల్లింపయ్యేలా పే ఆర్డర్/ డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో చెల్లించవలెను. నిర్ణీత కాలంలోగా మొత్తాన్ని చెల్లించుటలో బిడ్డరు విఫలమైతే, బిడ్డరుచే చెల్లించబడిన మొత్తములో అతనిచే చెల్లించబడిన మొత్తాలకు లేదా మొత్తంలోని భాగమునకు క్లెయిమ్ చేసుకునే హక్కు ఉండదు. 5) సెక్యూర్డ్ క్రెడిటార్‌చే అమ్మకం నిర్ధారించబడిన మరియు చెల్లింపు నిబంధనలు పూర్తిచేసిన తర్వాత, బ్యాంక్ యొక్క అధీకృత అధికారి SARFAESI చట్టం సెక్షన్ V క్రింద కొనుగోలుదారు పేరున ఆస్తి అమ్మకం సర్టిఫికెట్ ఇస్తారు. 6) ఆస్తి ఎక్కడ ఎలా ఉన్నది అలా మరియు ఏది ఉంటే అది ప్రాతిపదికన మరియు SARFAESI చట్టంలోని నిబంధనలకు లోబడి విక్రయించబడుతుంది. అన్ని పన్నులు, నిర్వహణ చార్జీలు, ఆస్తి పన్నులు మరియు విద్యుత్ బకాయిలు గెలుపొందిన బిడ్డరు మాత్రమే చెల్లించాలి. 7) ఆస్తి రిజర్వు ధరకు తక్కువగా విక్రయించబడదు. 8) ఎటువంటి కారణాలు చూపకుండా అధీకృత అధికారి బిడ్ కొటేషన్‌ను అంగీకరించుటకు/ తిరస్కరించుటకు లేదా వేలమును వాయిదావేయుటకు/ రద్దు చేయుటకు హక్కు కలిగి ఉన్నారు. 9) గెలుపొందిన బిడ్డరు కన్వేయన్స్ రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంప్ డ్యూటీ వంటి చార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. 10) ఆస్తి తనిఖీ మరియు ఇతర వివరాల కొరకు కార్యాలయ వేళల్లో సంప్రదించండి. దయచేసి చేయండి: ఆఫీసర్ : 9652799226, క్రెడిట్ మేనేజర్ నం.:9440507523. 11) ఒకవేళ రుణగ్రహీత అత్యధిక బిడ్డరుకు అమ్మకం సర్టిఫికెట్ జారీ చేసే మరియు వాస్తవ రిజిస్ట్రేషన్ చేసే ముందు రుణ బకాయి మొత్తం (బ్యాంక్‌చే భరించబడిన ఖర్చులతో సహా) ను పూర్తిగా చెల్లించినట్లయితే, వేలం రద్దు చేయబడుతుంది మరియు అత్యధిక బిడ్డరుచే చెల్లించబడిన మొత్తం వేలం నిబంధనలకు అనుగుణంగా ఎటువంటి వడ్డీ లేకుండా వాపసు ఇవ్వబడును.

తేదీ: 19-06-2025 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం: ఆదోని — అసిస్టెంట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్